01ATP1F_01ATP1F.qxd 14-12-2025 PM 10:33 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు : 04

కక్కలపల్లి చెరువు కృష్ణా జలాలతో నిండిన సందర్భంగా గంగపూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఎమ్మెల్యే సునీతకు ఘనస్వాగతం.. - చెరువు వద్ద గంగపూజ, జలహారతి, బోనాలు

చెరువు వద్ద గంగ పూజ చేస్తున్న ఎమ్మెల్యే , బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంతపురం రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే చెరువులకు నీరు వస్తుందని, రైతులు సంతోషంగా ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి చెరువుకు కృష్ణా జలాలు చేరి, మరువ పారుతున్న సందర్భంగా ఆమె గ్రామానికి వచ్చారు. ముందుగా పరిటాల సునీతకు గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి బోనాలు ఎత్తుకొని చెరువు వరకు ప్రదర్శననిర్వహించారు. మహిళలతో కలిసి చెరువు వద్ద గంగమ్మకు బోనాలు సమర్పించి, గంగపూజ, జలహారతి నిర్వహించారు. మరువ పారుతున్న చెరువును చూసి గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీప్రభుత్వంలోనియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరోజు నీరుచెట్టు పథకం కింద తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వామన్నారు. ఆరోజు బిల్లులు రాకపోయినా.. ఈరోజు నీరు రావడం సంతోషంగా ఉందన్నారు. వాస్తవంగా పీఏబీఆర్ నుంచి ఈ చెరువుకు నీరు వచ్చేదని.. అయితే ప్రతి ఏటా ఆలస్యం జరుగుతున్నందున హంద్రీనీవా ద్వారా నీరు అందించాలని తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వినట్లు చెప్పారు. ఇప్పుడు బుక్కచెర్ల, కాట్నే కాలువ, కక్కలపల్లి చెరువులకు నీరు చేరిందన్నారు. ఈ నీరు రావడానికి గ్రామంలో కొందరు చాలా కష్టపడ్డారని అన్నారు. పీఏబీఆర్ ద్వారా మరికొన్ని చెరువులకు నీరు అందాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ రోజు కూడా నీరు అందించాలన్న ఆలోచన కూడా చేయలేదని విమర్శలు చేశారు. కేవలం వర్షాధారంగా వచ్చిన నీరు తప్ప వారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని చెరువులకు నీరు అందించిన పాపాన పోలేదన్నారు. త్వరలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రామగిరి ప్రాంతానికి కూడా నీరు ఇస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణ, మండల స్థానిక నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- వాక్ స్వాతంత్రాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకోవాలి - న్యాయ వ్యవస్థ ప్రమాదంలో పడింది - హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రూ

సదస్సులో మాట్లాడుతున్న మద్రాసు హై కోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రు , సదస్సుకు హాజరైన ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు, వామ పక్ష పార్టీల నేతలు కార్యకర్తలు

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదేవిధంగా రాజ్యాంగం కల్పిస్తున్న వాక్ స్వాతంత్రాన్ని, లౌకికత్వాన్ని కూడా కాపాడుకోవాలని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు తెలియజేశారు. న్యాయవ్యవస్థ ప్రమాదంలో పడిందని, న్యాయ వ్యవస్థను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. జన విజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంయుక్తంగా ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ డ్రామా హాల్‌లో బార్ కౌన్సిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.గురు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన " రాజ్యాంగ పరిరక్షణ "సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇంక్విలాబ్ జిందాబాద్ అనేది స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన స్లోగన్ బ్రిటిష్ వాళ్ళ నుండి స్వాతంత్రం పొందడానికి భారతీయులను ఎంతో ఉత్తేజపరిచిన ఈ వాక్యం పలికిన ఒక వ్యక్తికి ఐదు సంవత్సరాలపాటు జైలు శిక్ష విధించడం చూస్తే మనము ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థమవుతుందని ఆయన అన్నారు. ఈనాడు మన దేశంలోని ప్రజలు ఎటువంటి బట్ట కట్టాలి, ఏమి తిండి ఏమి తినాలి వంటి విషయాన్ని కూడా పాలకులు నిర్ణయించే స్థాయికి వచ్చిందని దీన్ని బట్టి మాస్తే మానవుని యొక్క వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రజల సమస్యలను గాలి వదిలేసి ప్రభుత్వ సంస్థల పేర్లను మార్చే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. అందులో భాగంగానే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును పూజ్య బాపు రోజ్ గార్ యోజనగా మార్చేందుకు బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. గాంధీ, నెహ్రూ పేర్లు మోడీ, అమిత్ షాలకు ఇష్టం లేదన్నారు. నెహ్రూ లైబ్రరీని ప్రధాన మంత్రి లైబ్రరీగా, ఔరంగాబాద్‌ను శంబాజీ నగర్‌గా, ఇస్లామిక్ నగర్‌ను ఈశ్వర్ నగర్‌గా మారుస్తున్నారని, ఉన్న పేర్లను తీసేసి కొత్త పేర్లు పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ లేనట్టు వందేమాతరాన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. అండమాన్ విమానాశ్రయానికి బ్రిటిషర్లతో పోరాడి ఉరి తీయబడిన వారి పేర్లు పెట్టకుండా బ్రిటిషర్లను క్షమించని కోరిన సావర్కర్ పేరు పెట్టారని అన్నారు. క్షమించమని కోరిన సావర్కర్ పేరు. శత వార్షికోత్సవం చేస్తే, స్వాతంత్ర సమరంలో పోరాడిన కమ్యూనిస్టు పార్టీల శతవార్షికోత్సవం చేయాలి, గాని స్వాతంత్రంలో పాల్గొనని వారు చేయడం ఏమిటని అన్నారు. దేశంలో బిజెపి అతి సంపన్న పార్టీ అని, రూ.10,070కోట్లు అధికారికంగా కలిగి ఉందని అన్నారు. ఆడబ్బు కార్పొరేట్లనుండి ఎలక్ట్రోరల్ బాండ్లరూపంలో వచ్చిందని,ఆ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, అక్రమమని సుప్రీం కోర్టు చెప్పిందని, బిజెపి ఆ డబ్బును తిరిగి ఇవ్వకుండా అలాగే ఎందుకు తన దగ్గర పెట్టుకుందో చెప్పాలని ప్రశ్నించారు.ఈడిని ఉపయోగించుకుని తమ వ్యతిరేక పార్టీల నాయకులపై కేసులు పెడుతున్నారని, ఉపా చట్టాన్ని కూడా తమకు అనుకూలంగా వాడుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డంపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవాలంటే ఆ శక్తుల ను అధికారం నుండి తప్పించాలన్నారు. దళితుడైన భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై బూటు విసిరిన లాయర్ ను కనీసం అరెస్ట్ కూడా చేయలేదన్నారు. న్యాయవ్యవస్థకూడా పెద్ద ప్రమాదంలో పడిందని, న్యాయవ్యవస్థను రక్షించుకోకపోతే సరైన న్యాయం దక్కదన్నారు. రాజ్యాంగ విలువలను, లౌకికతత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఐలు జాతీయ నాయకులు నర్రా శ్రీనివాసరావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ వంశీకృష్ణ, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి ప్రసూన, డాక్టర్ హేమలత నరసింహులు, వెంకటస్వామిలు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరమాసప్ప, సతీష్ జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.పి.చిత్తప్ప, కె.వీరరాజు జిల్లా నాయకులు సాకే భాస్కర్, మహమ్మద్ జిలాన్ నగర అధ్యక్ష కార్యదర్శులు తిరుపాల్, ప్రసాద్ రెడ్డి రామిరెడ్డి, నాయకులు సూర్యచంద్ర, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జస్టిస్ కె.చంద్రు, జై భీమ్ సినిమాకు ప్రేరణ కలిగించిన వ్యక్తి కావడంతో ఆయనతో ఫోటోలు దిగడానికి ఎక్కువ ఆసక్తి చూపారు.

నేషనల్ ఎనర్జీ కన్వేన్షన్ అవార్డు సాధించిన.. గుంతకల్ రైల్వే డివిజన్

రెండు అవార్డులను చేజించుకున్న గుంతకల్ డివిజన్..

సోరశక్తి అవార్డు అందుకున్న గుంతకల్ రైల్వే డివిజనల్ అధికారులు

గుంతకల్ రైల్వే డిసెంబర్ 14 ప్రభాతవార్త

గుంతకల్ డివిజన్‌లోని రాయచూర్ రైల్వే స్టేషన్ రవాణావిభాగంలో మెరిటోరియస్ అవార్డును సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును 2025 డిసెంబర్ 14న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ప్రదానం చేశారు. బృందానికి ప్రోత్సాహం మరియు మద్దతు అందించినందుకు గుంతకల్ డివిజన్‌మేనేజర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మొత్తం 4 ప్రతిష్ఠాత్మక జాతీయ శక్తి సంరక్షణ అవార్డులో వాటిలో 2 అవార్డును గుంతకల్ రైల్వే డివిజన్ కైవసం చేసుకుంది. గుంతకల్ డివిజన్ లోని డీజిల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్,రాయచూరు రైల్వే స్టేషన్‌కు బహుమతులు లభించాయి.ఈ అవార్డును న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో భారత గౌరవనీయ రాష్ట్రపతి గారివద్ద నుండి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్‌కు చెందిన రాయచూర్ రైల్వే స్టేషన్‌కు రవాణా విభాగంలో మెరిటోరియస్ అవార్డు ప్రదానం చేయబడింది. గుంతకల్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ శక్తి సామర్థం మరియు స్థిరమైన (సస్టైనబుల్) పద్ధతులలో అత్యుత్తమ పనితీరు మరియు సాధించిన విజయాలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారన్నారు. స్థిరమైన విధానాలను అమలు చేసినందుకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రదానం చేయబడిందన్నారు. గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు గుంతకల్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్) శ్రీనిబాష్ లు ఈ అవార్డు ను స్వీకరించారు.గుంతకల్ డివిజన్ శక్తి దక్షత గల సాంకేతికతలను స్వీకరించడంలో, పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో, అలాగే రైల్వే స్టేషన్లలో కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంపొందించడంలో నిరంతరం చేస్తున్న కృషిని అవార్డులు దక్కించుకున్నారు.. రాయచూర్ రైల్వే స్టేషన్ సాధించిన ఈ విజయం స్థిరమైన రైల్వే కార్యకలాపాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఇది రవాణా రంగంలో శక్తి సంరక్షణ మరియు హరిత కార్యక్రమాల పట్ల దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తున్నారు.

20 మంది జాతీయ స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపిక

- అనకాపల్లి నుంచి ఎక్కువమంది బాలికలు ఎంపిక - ముగిసిన జూనియర్ రీజినల్ యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలు

విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఆరవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగాసనం ఛాంపియన్షిప్ 2025 26 సంవత్సరమునకు అనంతపురంలో డిసెంబర్ 12 ,13 ,14 వ తేదీల్లో జరిగిన పోటీల్లో మొత్తము 10 విభాగాల్లో 20 మంది జాతీయస్థాయి యోగాసనా ఛాంపియన్షిప్‌కు ఎన్నికైన వారు ఈనెల 29వ తేదీ నుండి జరిగే జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనుటకు అర్హత సంపాదించి మహారాష్ట్రలోని సంఘం నీరులో జరుగుతున్న పోటీలకు అర్హత సాధించి, గోల్డ్ మెడల్ సంపాదించారు. అనకాపల్లి నుంచి వచ్చిన బాలబాలికలు మొత్తం ఏడు మంది జాతీయస్థాయి యోగాసనా ఛాంపియన్ పోటీలకు అర్హత సంపాదించారు. అదేవిధంగా సత్యసాయి జిల్లా నుంచి రిథమిక పేరుకి ఎస్.లక్ష్మినారాయణ చారి గుర్రం మహేదరు అర్హత సంపాదించారు. ఎన్టీఆర్ జిల్లా నుండి ముగ్గురు అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సంపాదించి జాతీయస్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు అర్హత సంపాదించారు అదేవిధంగా కృష్ణా జిల్లా వారు ఇద్దరు, ఈస్ట్ గోదావరి జిల్లా నుండి ఇద్దరు, తిరుపతి జిల్లా నుంచి ఇద్దరు, కాకినాడ, విశాఖపట్నం జిల్లా నుంచి ఒక్కొక్కరు చొప్పున జాతీయస్థాయి యోగాసనా ఛాంపియన్ పోటీలకు అర్హత సంపాదించారు. వీరందరికీ ఈనాటి కార్యక్రమంలో గోల్డ్ మెడల్ బహుకరించి సన్మానించారు. ఆదివారం పీపీకే ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, బివిస్ఎన్ఎల్ డీజీఎం డి బాల గంగాధర్ రెడ్డి, కమ్మ భవన్ అధ్యక్షులు నాగన్న, యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ పట్రోన్ కె.వి రమణ, అధ్యక్షులు ఎం రాజ శేఖర్ రెడ్డి, కాంపిటీషన్ డైరెక్టర్ దుర్గ రావు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యదర్శి ఈన్ మారుతీ ప్రసాద్, వై.ఆంజనేయులు, మల్లికార్జున, నాగభూషణ, మహేష్,న్ దీవాకర్, సాప్ అబ్జర్వర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి, ఆర్గనైసింగ్ కార్యదర్శి దివాకర్ మాట్లాడుతూ.. పివికేకే సంస్థల యాజమాన్యంకు, స్పాన్సర్స్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

పేరుకే 24 గంటలు ఆసుపత్రి సేవలు అంతంత మాత్రమే

సాయంత్రం ఆరు దాటితే ఆస్పత్రి మూత

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వజ్రకరూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు రోగులకు వైద్యం అందించాల్సి ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆస్పత్రి లో 24 గంటలపాటు ఇబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాల్సిన వైద్య సిబ్బంది సెలవు రోజుల్లో కేవలం ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే ఉంటూ మధ్యాహ్నం 12 గంటల వరకే వైద్యం అందిస్తున్నారు. రెండవ శనివారము, ఆదివారాల్లో కనీసం ప్రాథమిక చికిత్స అందించే సిబ్బంది కూడా అందుబాటులో ఉండటం లేదు. ఆదివారం మధ్యాహ్నం కొందరు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళగా అక్కడ ఉన్నటువంటి 108 సిబ్బంది 12 గంటలకే సిబ్బంది వెళ్లారు. మీరు రెండు గంటలకు వస్తే ఎలా ?తొందరగా రావాలని తెలియదా! అని చెప్పడంతో వైద్యం కోసం వెళ్ళినవారు ఆశ్చర్యపోయారు. దీంతో స్థానికంగా ఉన్న ఆర్ఎంపీల వద్దకు వెళ్లి చికిత్స చేయించుకుని వెళ్లారు. ప్రతిరోజు ఇదే తంతు కొనసాగుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో స్థానిక ఆర్ఎంపీలపైనే అధికంగా ఆధారపడాల్సి వస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రబలి నప్పుడు ఆర్ఎంపీలు తీరిక లేకుండా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి మాత్రం రోగుల కోసం ఎదురుచూడాల్సి నటువంటి దుస్థితి నెలకొంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలైన బోడిసానిపల్లి బోడిసానిపల్లి తండా గంజికుంట, తట్రకల్లు, కమలపాడు కమలపాడు తండా, పొట్టిపా డు నుండి సాయంత్రం పూట ఆర్ఎంపీలు వద్దకు వచ్చి వైద్యం చేయించుకుని వెళ్తున్నారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసు పత్రిలోనే చేయాల్సి ఉన్న వైద్యులు అందు బాటు లో ఉండకపోవ డంతో సమీప పట్టణమైన గుంతకల్లుకు పట్టణంలోని ప్రైవేటు ఆ సుపత్రు లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉంది. వైద్య ఖర్చులు భరించ కోలేక తీవ్ర అప్పులపాలవుతున్నారు. మధ్యతరగతి కుటుంబాలలో కాన్పు అంటేనే వ్య యంతో కోడి భారంగా మారింది. ప్రభుత్వం క్షేత్రస్థాయి కన్నా ఆన్లైన్ అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తూ చేతులు దులు పుకుంటున్నారు. దీంతో నాణ్యమైన వైద్యం ప్రజలకు అందడం లేదు. ప్రజల కునాణ్యమైన వైద్య సేవలు అందిస్తామంటూ ఉదరగొట్టే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసు కొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకొని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

సనాతన ధర్మం కోసమే.....10 ఏళ్లుగా పాదయాత్ర

- 2016లో ఉడిపి నుంచి కొనసాగించి...పది ఏళ్ల తర్వాత 2026 జనవరిలో ఉడిపి కి చేరనున్నాడు

- శరీరంలో సింగిల్ కిడ్నీతో...దేశమంతా పాదయాత్ర - టాటూ స్వామి గా పిలవబడే... లక్ష్మీపతి స్వామీజీకి గోరంట్లలో ఘన స్వాగతం.

గోరంట్ల డిసెంబర్ 14 ప్రభాత వార్త.

తిరుపతిలో ఖిటాటూ స్వామిఖిగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీపతి స్వామి తన శరీరమంతా హిందూ దేవతలు, సాధువుల టాటూలతో, శాంతి సందేశంతో పాదయాత్ర చేస్తున్నారు. యువత వింత టాటూల పట్ల ఆసహనంతో, సనాతన ధర్మం సందేశం పంచేందుకు ఈయన ఉడుపి నుండి తిరుమలకు నడుస్తున్నారు, ఆయన శరీరంలో శ్రీ వెంకటేశ్వరుడు, శివుడు వంటి 30 చిత్రాలు ఉన్నాయి, దీనికి రూ.1 లక్ష ఖర్చయింది. పూర్తి తెలుగు అనువాదం తిరుపతిలో ఖిటాటూ స్వామిఖిగా పిలవబడే లక్ష్మీపతి స్వామి (63 ఏళ్ల సన్యాసి) తన పాదయాత్ర కొనసాగిస్తున్నాడు. కాషాయ వస్త్రాలు ధరించిన ఇతర సన్యాసుల మాదిరిగానే ఉన్నా, ఆయన శరీరంపై విలక్షణమైన చిత్రాలు ఉండడం విశేషం.ఉడుపికి చెందిన లక్ష్మీపతి స్వామి దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాలకు కఠినమైన యాత్రలు చేయడం ద్వారా ప్రసిద్ధి చెందారు.సూర్య చంద్రులతో పాటు, శ్రీ వెంకటేశ్వరుడు, నరసింహ, శివ, కాళి, గరుడ, హనుమ, రంగనాథ వంటి హిందూ దేవతలు, మధ్వాచార్య, వాదిరాజ వంటి సాధువుల చిత్రాలు ఆయన శరీరమంతా టాటూలుగా ఉన్నాయి. ప్రొఫెషనల్ టాటూ ఆర్టిస్ట్

స్వామికి ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు.

లక్ష్మీపతి స్వామీజీ.

బెంగళూరులో వేసిన ఈ 30 చిత్రాలు ఆయన నుదురు, చెంప, ఛాతీపై కూడా ఉన్నాయి. యువత ట్రాగన్లు, పాములాంటి వింత చిత్రాలు టాటూలు వేయించుకోవడాన్ని చూసి చిరాకు పడి, అదే తరహాలో దైవిక చిత్రాలను టాటూలు వేయించుకున్నారు. వీటికోసం రూ. 1 లక్ష ఖర్చు అయ్యిందని " ప్రభాత వార్త " కు తెలిపారు. సనాతన ధర్మంలోని శాంతి, ప్రేమ, సోదరభావ సందేశాన్ని వ్యాప్తి చేయడమే ఆయన పాదయాత్ర లక్ష్యమన్నారు. 2016 ఏప్రిల్‌లో ఉడుపి నుండి ప్రారంభమైన ఈ యాత్రలో మంత్రాలయం, శ్రీశైలం, మహానంది, అహోబిలం, మంగళగిరి, అమరావతి, విజయవాడ, ద్రాక్షారామం, అన్నవరం, సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం వంటి పుణ్యక్షేత్రాలు సందర్శించి, తిరిగి తిరుపతికి చేరుకున్నారు. రోజుకు సుమారు 30 కిలోమీటర్లు నడుస్తానన్నారు. శరీరంలో సింగిల్ కిడ్నీ ఉన్నప్పటికీ సనాతన ధర్మ కోసం గత పది సంవత్సరాలుగా పాదయాత్ర కొనసాగిస్తూనే ఉన్నానని వచ్చి ఏడాది జనవరి ఆఖరి కల్లా పాదయాత్ర ముగించుకుని ఉడిపి చేరుకుంటానని ఆశ భావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,మధ్యప్రదేశ్,ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు మీదుగా పాదయాత్ర కొనసాగినట్లు తెలిపారు.ఇందులో భాగంగా ఆదివారం మండలానికి చెందిన పలువురు సనాతన ధర్మ రక్షకులు చంద్రశేఖర్ రెడ్డి, మణికంఠ లతోపాటు పసుపులేటి శ్రీనివాసులు ఉత్తమ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోట నిర్మాణాలు అద్భుతం

- పర్యాటకపరంగా అభివృద్ధికి కృషి - జిల్లా కలెక్టర్ ఆనంద్

కోటకు వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

గుత్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన గుత్తి కోట నిర్మాణాలు అద్భుతమని జిల్లా కలెక్టర్ ఆనంద్ కొనియాడారు. ఎన్నో రాజవంశాలు కోటను శత్రు దుర్భేద్యంగా నిర్మించారన్నారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులలో ఉన్న గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేసేందుకై తమవంతు కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తక్కువ శారీరక శ్రమతో కోటపైకి వెళ్లేలా కొత్తపేట గ్రామం నుండి ప్రభుత్వ భూములను ఉపయోగించి కోట పైకి రహదారి ఏర్పాటు చేసేందుకు ఆయన పరిశీలించారు. తమ పరిధిలో సాధ్యమైనంత మేరకు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని యోచిస్తున్నామన్నారు. పురాతన వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కుటుంబ సమేతంగా ఆయన కోటను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంపిఓ ప్రభాకర్‌నాయక్, గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, కొత్తపేట సర్పంచు మస్తాన్, విఆర్ఓ సురేంద్ర, సర్వేయర్లు మారెన్న, దినేష్‌రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోటను ఎక్కుతున్న కలెక్టర్

02ATP27_02ATP27.qxd 14-12-2025 PM 10:37 Page 1

తగ్గపర్తి గ్రామంలో రూరల్ ఫ్రీ హెల్త్ చెకప్

హెల్త్ చెకప్ చేస్తున్న వైద్యులు

బెలుగుప్ప, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తగ్గపర్తి గ్రామంలో ఆదివారం మ్యాగ్నస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అనంతపురం వారు రూరల్ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్, గ్రామ సర్పంచ్ కోనంకి, మౌనిక ఆ ధ్వ్యంలో నిర్వహించారు. వైద్య చికిత్సల కోసం దూర ప్రాంతాలకు పోకుండా వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్న గ్రామీణులకు మంచి అవకాశం అని కార్డియాలజి నిపుణులు డాక్టర్ రిషిప్రసాద్ తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి, అనంతపురంలో ఉన్న వారి ఆసుపత్రిలో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద వైద్యం చేయడం జరుగుతుందని అని తెలిపారు. వైద్య బృందం సభ్యులు డాక్టర్ రితిన్ చౌదరి, ఫిజీషియన్, లిఖిత ఎంబిబిఎస్, గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దబ్బుర. వెంకటనాయుడు, సీనియర్ నాయకులు, రాధాకృష్ణ, మొరుసు జయప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లేపాక్షి విలేకరిపై సింగల్ వీల్ బైక్ రైడర్స్ దౌర్జన్యం

- విలేకరి ద్విచక్రవాహనం తాళాలను లాక్కెళ్ళిన దుండగులు

లేపాక్షి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారిపై సింగల్ వీల్‌పై డ్రైవ్ చేస్తున్న యువకులను ప్రశ్నించిన విలేకరి నటేష్‌పై వారు దౌర్జన్యం చేశారు. ఆదివారం లేపాక్షి నుండి నంది విగ్రహం మీదుగా జాతీయ రహదారిని కలిపే ప్రధాన రహదారిపై కొందరు యువకులు సింగల్ వీల్‌పై బైక్‌లను డ్రైవ్ చేస్తూ వాహనదారులను భయాందోళనకు గురి చేశారు. పలువురు వాహనదారులు సింగల్ వీల్ బైక్ రైడర్స్‌ను చూచి భయపడి తమ వాహనాలను రోడ్డు ప్రక్కన ఆపుకున్నారు. విషయాన్ని గమనించిన లేపాక్షి విలేఖరి నటేష్ ఆ యువకులను ఆపి ప్రధాన రహదారిపై మీరు చేస్తున్న రైడింగ్ మంచిది కాదని సూచించారు. ఆ యువకులు విలేఖరి బైక్ తాళాలను లాక్కొని అతనిపై దాడి చేశారు. ద్విచక్రవాహన తాళాలు లేకపోవడంతో విలేకరి అక్కడే ఉండిపోయారు. విషయం తెలిసిన వెంటనే పలువురు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే జాతీయ రహదారిపై ఆ యువకులు నెంబరు ప్లేట్లు లేని ఒక స్కూటీ, మరో ద్విచక్రవాహనంపై హిందూపురం వైపు వెళ్లినట్లు విలేకరి పేర్కొన్నారు. ఇటీవల జాతీయ రహదారిపై చోళసముద్రం నుండి కొట్నూర్ సమీపంలోని బ్రిడ్జి వరకు పలువురు యువకులు ద్విచక్రవాహనాలను సింగల్ వీల్‌పై డ్రైవ్ చేస్తూ వాహనదారులను, ఆ ప్రాంతవాసులను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై ఎస్ఐ నరేంద్ర తన సిబ్బందితో ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసులు కనిపించిన వెంటనే యువకులు తమ వాహనాలను అతివేగంగా నడుపుతూ ఒక్కొక్కరు ఒక్కో రహదారి గుండా పరారవుతున్నారు. సింగల్ వీల్ బైక్ రైడర్లపై లేపాక్షి, హిందూపురం రూరల్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేపాక్షి ప్రాంతవాసులు పేర్కొంటున్నారు.

అనంతలో ర్యాలీకి తరలిరండి

మాట్లాడుతున్న వైకాపా వైసీపీ మండల కన్వీనర్

డి.హిరెహాళ్ డిసెంబరు 14 ప్రభాతవార్త

వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ముగిసింది ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సోమవారం చేపట్టనున్న బైక్ ర్యాలీకి తరలిరావాలని వైసిపి మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం తన స్వగ్రామం గొడిసెలపల్లి గ్రామంలో వాట్సాప్ ద్వారా ర్యాలీ సమాచారం విడుదల చేస్తూ మండల వైకాప శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసిందన్నారు. ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు ఆయన అభినందనలు తెలిపారు. అందులో భాగంగా సంతకాల ప్రతులతో ఈనెల 15న అనంతపురం పట్టణంలోని రెండో రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్లై ఓవర్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రంలోని దివంగత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలో ని జెడ్ పి టి సి, మండల ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభగా ల కమిటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద రాజు జన్మదిన వేడుకలు

ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ని సన్మానిస్తున్న నాయకులు

కనేకల్లు డిసెంబర్ 14 ప్రభాతవార్త

కనేకల్ మండలానికి చెందిన రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు జన్మదిన వేడుకలను తెదేపా నాయకుల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు సున్నిత మనసుతో ఎవ్వరిని నుప్పించకుండా చాకచక్యంగా సమస్యలను పరిష్కరిస్తూ తెలుగుదేశం పార్టీ క్యాడర్ను బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప మార్కెట్‌యార్డు డైరెక్టర్ చాంద్ బాషా కవిత్ మాబు రైస్ మిల్లు నగ్గప మారెంపల్లి వాండ్రప్ప వన్నూరు స్వామి జీలన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

16న ఉరవకొండలో ఖోఖో పురుషులు, మహిళలు, బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు

-ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నిరంజన్‌రెడ్డి

ఉరవకొండ, డిసెంబరు 14 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఖోఖో పురుషులు, మహిళలు, బాలబాలికల జట్ల ఎంపికలు జరుగుతాయని ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, వ్యాపాయ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, ప్రధాకర్, రాఘవేంద్ర తెలిపారు, ఆదివారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆసక్తిగల క్రీడాకారులు తమ ఒరిజినల్ డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ కార్డు ఇతర ద్రువీకరణ పత్రాలను తమ వెంట తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన జిల్లా జూనియర్ బాలబాలికల జట్లు ఈనెల 18వ తేదీ నుండి 20 వరకు ప్రకాశం జిల్లా జై పంగులూరులో జరిగేటువంటి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయన్నారు. సీనియర్ పురుషులు, మహిళల జట్లు ఈనెల 24వ తేదీ నుండి 26 వరకు గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కులాలకతీతంగా హిందువులు ఏకం కావాలి

హిందూ సమ్మేళనంలో శ్యాం కుమార్

ఉపదేశం ఇస్తున్న శ్యామ్ కుమార్

హిందూపురం డిసెంబర్ 14 ప్రభాతవార్త

హిందువులందరూ కులాలకు అతీతంగా పేద ధనిక అనే తేడా లేకుండా ఏకం కావాలని జాతీయ జాగరణ సంఘటన మంత్రి శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మోతుకపల్లి సమీపంలో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సంఘం పెద్దలు చారుకీర్తి, గోశాల ప్రకాష్ తదితరులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్యాంకుమార్‌తోపాటు సానిపల్లి ఓం స్వామిజి హాజరయ్యారు. ఇతర మతాల నుంచి హిందూ ధర్మానికి ఎదురవుతున్న సమస్యను హిందువులందరూ గుర్తించి ప్రతి ఒక్క కుటుంబము నుంచి కనీసం ముగ్గురు సంతాన ఉత్పత్తి జరగాలని సూచించారు. లేకపోతే రాబోయే రోజుల్లో హిందువులు భారత దేశంలో మైనార్టీలుగా అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకనాడు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఇండోనేషియా, శ్రీలంక, భూటాన్ మొదలగు దేశాలన్నీ హిందువులే ఉండేవారని ఇప్పుడు అక్కడ పరిస్థితి ఏంటో అందరికీ తెలిసిందే అన్నారు. మరోవైపు సామాజిక బాధ్యతను గుర్తించి ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని, మొదలగు జాగ్రత్తలను కూడా వివరించారు. సమావేశంలో బిజెపి సీనియర్ నేత సురువు రామాంజనేయులు, శ్రీధర్, సుధాకర్, ప్రేమ్ కుమార్, రవిచంద్ర, చౌడేష్, నారాయణస్వామి, సుధా స్రవంతి మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ విశిష్టతలను చాటుతూ బాలికలు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అశోక్ మృతితో...పల్లె నిండా విషాదం

-రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన కురవ అశోక్‌కుమార్

-మృతునికి భార్యతో పాటు ముగ్గురు చిన్నారులు

గోరంట్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మృతి చెందిన అశోక్ (ఫైల్‌ఫోటో)

గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల మార్కెట్ యార్డ్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరగంవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఉల్లే వెంకటశివకుమారుడు అశోక్‌కుమార్ (30) తీవ్రంగా గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందడంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మృతుని స్వగ్రామమైన సిరిగంవాండ్లపల్లిలో అశోక్‌కుమార్‌కు అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య రాణితో పాటు చిన్నారులు సాకేత్, కుర్నల్, కమల్‌దీప్‌లు ఉన్నారు. మృతుడు అశోక్‌కుమార్ ట్రాక్టర్ గ్యారేజ్ వద్దకు వెళ్ళి ద్విచక్రవాహనంలో వెళుతుండగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపం వద్ద నున్న మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా వెళుతున్న ముగ్గురు యువకులు అతివేగంతో ఒకే ద్విచక్రవాహనంలో వెళుతూ సడన్‌గా కుడివైపుకు తిరగడంతో వెనక వైపు వస్తున్న అశోక్‌కుమార్‌కు తీవ్రగాయాలైనట్లు మృతుని బంధువులు తెలిపారు. చిన్న వయసులోనే ముగ్గురు పిల్లలకు తండ్రి దూరం కావడంతో ఇటు కుటుంబంలోనూ అటు గ్రామంలో అందరికంటా కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

ఎమ్మెల్యే కృషి ఫలితం భైరసముద్రం చెరువుకు నీటి వరం

రైతుల హర్షం చెరువు మరవ పారిన వైనం మరువ వద్ద టీడీపీ నాయకులు

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 15 ప్రభాతవార్త

అపర భగీరథుడు పేదల పాలిటి పెన్నిధి కళ్యాణ దుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవతో సొంత నిధులతో బీటీపీ కుడి కాలువ చెలిమేపల్లి గ్రామము వద్ద నుండి భైరసముద్రం చెరువు వరకు ఉన్న కాలువలోని పూడిక తీసేందుకు భారీ హిటాచి యంత్రాలను తెప్పించి కాలువ యందు గల ఎనో ఏళ్లనాటిపూడిక తీయించి బీటీపీ కుడి కాలువ ద్వారా నీటిని భైరసముద్రం చెరువుకుమళ్ళించడానికి చేసిన కృషి ఫలితంతో ఎం ఎల్ ఎ చొరవతో నీరు విడుదల చేయడం జరిగింది. సదరు ఫలితంగాఆదివారం చెరువు నిండి మరువ పారడం జరిగింది దీంతో భైరసముద్రం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల యందు గల బోరు బావులు రీ ఛార్జ్ అయి పంటలు సాగు అభివృద్ధి జరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సదరు కార్యక్రమానికి తిల కించీ సంతోషం వ్యక్తం చేస్తూ న్న సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు.క్లస్టర్ ఇంచార్జీ వన్నూర్వామి కొండాపురం సర్పంచ్ వనిత మల్లికార్జున. భైరసముద్రం టిడిపి నాయకులు లక్ష్మన్న నాగరాజు రైతులుత దితరులు పాల్గొన్నారు.

గుద్దెళ్ళ రాధాస్వామి ఆశ్రమంలో సత్సంగం

మొక్కలు పంపిణీ చేస్తున్న బాబాజీ

కళ్యాణ దుర్గం టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని గుద్దెళ్ళ గ్రామంలో ఆదివారం సత్సంగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమ్ అబ్రైబ్ ఉప ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఆశ్రమం నందు మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని సంత్ సద్గురు బాబా రామ్ సింగ్ జి మహారాజ్ ప్రారంభించగా రాధాస్వామి భక్తులు శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా బాబాజీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల పుణ్య ఫలం లభిస్తుందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి, కళ్యాణ దుర్గం చారిటబుల్ ట్రస్ట్ పార్టీలు ఉదయ్ కుమార్ రెడ్డి , వ్యవస్థాపక కార్యదర్శి జశ్వంత్ కుమార్, వ్యవస్థాపక కోశాధికారి నిఖిల్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వైద్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్త్రీల క్రిస్మస్ వేడుకలు

చర్చిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కంబదూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని సీ అండ్ ఐ జి మిషన్ చర్చిలో ఆదివారం స్త్రీల క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేస్తూ పాస్టర్ జేమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథిగా కేతురా రాణి హాజరై బైబిల్ వాక్యాన్ని వినిపించారు. అనంతరం క్రైస్తవ సోదరులు టిడిపి నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎరి స్వామి, సీనియర్ నాయకులు ఆవుల తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజు, ఆలయ ధర్మకర్త హనుమంతరాయుడు, మారుతి, సెక్రెటరీ ఏసురత్నం, జాయింట్ సెక్రెటరీ అంటోనీ, ట్రెజరర్ దేవకుమార్, జాయింట్ ట్రెజరర్ తేజ, డికెన్ మెంబర్స్ జోగి హోనోకు , మత్తయ్య , డేవిడ్, చర్చి పెద్దలు దినకర్ జాన్ శాస్త్రి, జోషప్ రెడ్డి , పాల్,విజయ్ కుమార్ దుగ్గప్ప , చర్చి మహిళా సభ్యులు నిర్మలమ్మ , రూతమ్మ, రాధికమ్మ ,సువర్ణమ్మ రూతమ్మ ,కుమారి, యశోదమ్మ, సన్న తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి కార్తీక మహోత్సవానికి హాజరైన మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

కన్వీనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెలిమేపల్లి గ్రామము నందు శ్రీ ఆంజనేయ స్వామి కార్తీక మహోత్సవానికి కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం గ్రామమునందు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూలమాల వేసి శాలువతోసత్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ విరూపాక్ష రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు డీలర్ నరసింహా అంజి పరమేష్ శాంతన్న శంకరప్ప బాబు ఆంజనేయులు రఘు మంజు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యుల పరామర్శ

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మెట్టు

డి.హిరెహాళ్ డిసెంబరు 14 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన వైసీపీ కార్యకర్త కుటుంబ సభ్యులను రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదివారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. డి.హిరేహాల్ మండలం కాదలూరు గ్రామంలో గత వైసీపీ పాలనలో వాలంటీర్ గా పనిచేసిన వైసీపీ కార్యకర్త గంగాధర్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఆ సమాచారం తెలుసుకున్న ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మెట్టు గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని ధైర్యం చెప్పి వైసిపి పార్టీ తో పాటు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చి సంతాపం వెలిబుచ్చారు.

పదోన్నతి పొందిన మర్రిస్వామికి సన్మానం

కళ్యాణదుర్గం డిసెంబర్ 14 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న మర్రిస్వామికి ఎన్పోసిమెంట్ విభాగంలో పదోన్నతి సందర్భంగా పలువురు ఆర్టీసీ యూనియన్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కళ్యాణదుర్గం ఏపీఎస్ఆర్టీసీ డిపో కార్యాలయంలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న మర్రి స్వామి ఎన్పోర్స్మెంట్ విభాగంలో అధికారిగా పదోన్నతి పొందడం ఆయన సేవలకు గుర్తింపుగా పలువురు వ్యక్తులకు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మర్రిస్వామిని సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ఎంఈఓ తిప్పేస్వామి కార్మిక పరిషత్ నాయకులు వెంకటేశులు, ఓబలరాజు, శ్రీనివాసులు ఎల్ఐసి మురళి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరెహాళ్ డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించారు. ఆదివారం ఆయన ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, మీడియ సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులతో కలిసి రాయదుర్గం మార్కెట్ యాడ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, నాగమణి దంపతుల ఆహ్వానం మేరకు బళ్ళారి పట్టణంలోని అల్లంభవన్‌లో నూతన వధూవరులు సి.ఆకర్షరెడ్డి, యు.సూర్యతేజలను ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీజీవితానికి మీరే బంగారుబాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు ఉపాధ్యాయులు రామాంజనేయులు, సిద్ధలింగప్ప, పై తోట శ్రీనివాసులు, మా కాశి వెంకటేశులు, బోయ నాగయ్య, మా కాశి బసవరాజు, బోయబాబు, మిత్రులు పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గొల్ల కృష్ణమూర్తి, మీసేవ నిర్వాహకులు వడ్డే మారెన్న, వడ్డే భాస్కర్ పాల్గొన్నారు.

ఉమ్మడి పీఠంపై వెంకట్

జిల్లా గ్రంధాలయ చైర్మన్‌ను ఘనం సన్మానించిన వడ్డెర సంఘ నేత కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర.



జిల్లా చైర్మన్ సన్మానిస్తున్న నాగేంద్ర బృందం.

గోరంట్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఉమ్మడి అనంత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, వడ్డెర్ల నేత వడ్డే వెంకట్ ని ఆదివారం సాయంత్రం అనంతపురం నగరంలోని వడ్డే వెంకట్ నివాసంలో మాజీ సర్పంచ్ నిడుమామిడిప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మిఠాయిలు తినిపించి గజమాలతో సన్మానించి దుశ్యాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బి.వి. చంద్ర, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర, కమ్మలవాండ్లపల్లి గంగాధర్, కాలేకుంటపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

శుభకార్యం పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం డిసెంబర్ 14 ప్రభాతవార్త

అమరాపురం మండలం టిడిపి యువ నాయకుడు,టిడిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివరాజ్ యాదవ్ వివాహమునకు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై వదు వరులను ఆశీర్వదించారు.సిరా పట్టణంలోని సిరిగంధ ప్యాలెస్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల పాల్గొని అనంతరం అమరాపురం మండలం వి అగ్రహారంలో ఒక వివాహానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అమరాపురం పట్టణంలోని ఎస్ఎం బేకరీ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రవి, నాగరాజు మహేష్ విచ్చేసిన ప్రముఖులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, గుండుమల జయప్ప, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, మీసేవ ప్రకాష్, ఈరలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ టు బ్యాక్ విన్నింగ్ లో గోరంట్ల టీం

వరుస విజయాలతో దూసుకుపోతున్న గోరంట్ల టీచర్స్ క్రికెట్ జట్టు.

గెలుపొందిన గోరంట్ల జట్టు.

గోరంట్ల డిసెంబర్ 14 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలో భాగంగా ఆదివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో పుట్టపర్తి గోరంట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో గోరంట్ల జట్టు విజయం సాధించి ఫైనల్ కు చేరడం జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన పుట్టపర్తి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 135 భారీ పరుగులు చేయడం జరిగింది. అనంతరం చేజింగ్ చేసిన గోరంట్ల జట్టు 14.4 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించడం జరిగింది. గోరంట్ల ఉపాధ్యాయ జట్టులో హనుమంతు 44 పరుగులు , విజయ్ కుమార్ 37 పరుగులతో రాణించారు. గోరంట్ల జట్టుకు డివైఓ జాన్ రెడ్డప్ప , మండల విద్యాశాఖ అధికారి గోపాల్ , బుక్కపట్నం ఎంఈఓ గోపాల్ నాయక్ , డిసిఇబి సెక్రటరీ సంద్ర గోపాల్ మరియు ఉపాధ్యాయ మిత్రులు అభినందనలు తెలిపారు. రేపటి రోజున ఉదయం 9 గంటలకు కొత్తచెరువు గ్రౌండ్ నందు బుక్కపట్నం గోరంట్ల జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల టీమ్ మేనేజర్ దామోదర్ రెడ్డి , జట్టు ఆటగాళ్లు కెప్టెన్ శ్రీనివాసరెడ్డి , అశోక్ , బాలు , విజయ్ కుమార్, హనుమంతు, సాయి మహేష్, గంగరాజు, సాయినాథ్, రవీంద్ర, శ్రీనివాసులు , రాధా రమణ , ఈశ్వరప్ప , నాగేంద్ర , నరేష్ , ఉపేంద్ర, వేణుగోపాల్ రెడ్డి , టీం కోచ్ నాగరాజులు పాల్గొన్నారు.

03ATP14_03ATP14.qxd 14-12-2025 PM 10:55 Page 1

శ్రీ కనకదాస విద్యా ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీ కనకదాస విద్యా ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, పెనుగొండ అగ్రికల్చ ర్ ఏఈ బండి నాగార్జున, ప్రముఖ గుండె వైద్య నిపుణులు వంశీకృష్ణ చేతులు మీదులుగా విడుదల చేసినట్లు సంఘ అధ్యక్ష, కార్యద ర్శులు మరి స్వామి, సంజీవరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కురవ ఉపాధ్యాయులు హాజరయ్యారని అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన వారికి, మెగా డీఎస్సీలో ఉపాధ్యాయు లుగా ఎంపికైన కురుబ కులస్తుల వారికీ సన్మానం చేశామని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ట్రెజరర్ సతీష్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్ష డు వీరనారప్ప, గౌరవ అధ్యక్షులు మల్లికా ర్జున, దాతలు కరే గౌడ, మాస్టర్ మైండ్స్ పిడుగు బసయ్య, సుధాకర్ ఫోటో స్టూడియో గవ్వల మల్లికార్జున, శ్రీ ప్రింటర్స్ సీనయ్య, బుల్లె మహేష్, మదర్ తెరిసా స్పోకెన్ ఇంగ్లీష్ చంద్ర, ఉపాధ్యాయ సంఘ మాజీ నాయకులు కేసీ నాగన్న, చంద్రశే ఖర్, బ్రహ్మానంద, నారాయణస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వాల్మీకి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం రుద్రంపేట వాల్మీ కి కమ్యూనిటీ హాల్ లో నిర్వహిం చిన రాష్ట్ర వాల్మీకి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం పై ఎంపిలు అంబికా లక్ష్మినారా యణ బస్తీ నాగరాజు, డికె అరుణ మాట్లాడడం శుభపరి ణామం, గౌరవ నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టిన సందర్భంగా అన్ని పార్టీ ఎంపిల మద్దతు కూడగట్ట డంలో భాగంగా అన్ని సంఘాలు వారివారి జిల్లాల్లో పనిచేయాలని, అన్ని సంఘాలు సం యుక్తంగా పని చేయాలని అవసరమైతే డిల్లీ వెళ్లి ఉద్యమిం చవలసి అవసర మున్నది అని, వచ్చే పార్లమె ంట్ సమావే శాల్లో బిల్లు చర్చకు వచ్చే అవకాశం ఉన్నం దున ఆలోపు రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి జెఏసిగా ఏర్పడి ఉద్యమిం చాలని చర్చించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సం ఘం అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారా యణ, ఎంబి విఎస్ నాయకులు జక్కుల శ్రీనివాస్, ఎబివిఎస్ నా యకులు కేశవ, బివిఎస్ నాయకులు అంజి, విఎస్ఎస్ రామంజి, ఆం ధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం నాయకులు ఈశ్వరయ్య ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు సుధా కర్ రాష్ట్ర నాయకులు శివయ్య, జగదీశ్, వెంకటేష్, రమణ ఓబులేసు, రమణ, అడ్వకే ట్‌లు భాస్కర్ రాయుడు, బ్రహ్మయ్య, రాఘవ వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

మన రోడ్డు మన బాధ్యత
- కదం తొక్కిన తాటిమానుగుంత యువత

నంబులపూలకుంట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రోడ్డుపైగుంతలను పూడ్చి వేస్తున్న యువత

అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం ఎన్‌పి కుంట మండలం తాటిమా నుగు ంత గ్రామానికి వెళ్లే రోడ్డు, తలు పుల నుంచి ఎన్‌పి కుంట గ్రామా నికి వెళ్లే రోడ్డులో గతంలో కురిసిన వర్షానికి రోడ్డు మీద నీరు నిలిచి గుం తలుగా మారింది. ద్విచక్ర వాహన దారులు తరచూ పడటం, ఒకదానికి ఒకటి గుద్దుకోవడం, గుంతలను తప్పించబోయి పక్కకు పడిపో వడం ఆసు పత్రి పాలు కావడం వంటివి తరచూ జరుగుతూనే ఉన్నాయి. ద్విచక్ర వాహ నాలను అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు, నాయకులు ఇటుగా వచ్చిన సమయంలో చూసి చూడనట్లు వ్యవహరి స్తు న్నారని, ఇటువంటి గుంతలు కూడా కనపడటం లేదా అంటూ ప్రజలు ము క్కున వేలేసు కుంటున్నారు. ఇక గర్భవతులను, బాలిం తలను, ముసలి వారి ని ఆసుపత్రు లకు తీసుకెళ్లాలంటే ఇక వారి ఇబ్బందులు చెప్ప నలవి కావు. ఈ విషయాల న్ని తరచూ గమనించిన యువత స్పందించి సంబంధిత అధి కారుల చుట్టూ గ్రామస్తులను తీసుకెళ్లి వారి దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ ఎటు వంటి ఫలితం లేదని నెలలు గడుస్తున్నా స్పందన లేదని వారే స్పందించి మా రోడ్డు మా బాధ్యత అన్న నినాదానికి తెర లేపి, మా రోడ్డును మేమే బాగు చేసుకుం టామంటూ గుంతలమయమైన రోడ్డుపైన పలుగు, పారలు చేత బట్టి మట్టిని పోసి చదును చేసి గుంతలను పూడ్చుకుంటూ వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా రోడ్డును భాగుచేయండని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలుపుల నుండి ఎన్‌పికుంటకి వెళ్ళే వాహనాలు ఈ రోడ్డు మీదనే వెళ్తున్నాయి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మా వంతుగా ఇలాంటి చిన్న చిన్న పనులు మనమే చేసుకొని మా ఊరి అభివృద్ధికి అందరం కలిసి పనిచేస్తామని తెలిపారు.

కోటంకలో సుబ్రహ్మణ్యస్వామివారికి వెండి శూలం సమర్పణ

వెండి శూలం సమర్పిస్తున్న దాత కుటుంబం

గార్లదిన్నె,డిసెంబర్ 14.ప్రభాత వార్త: గార్లదిన్నె మండలం కోటంక గ్రా మంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆల యంలో శుక్రవారం ప్రత్యేక భక్తి కార్య క్రమం జరిగింది. కోటంక గ్రామ వాస్తవ్యులు, చింత వంశం – గార్గేయ రుషి గోత్రీకులు శశివర్ధన్, ఆయన భార్య వరలక్ష్మిలు తమ కుటుంబ సభ్యు లతో కలిసి స్వామివారికి వెండి శూలం భక్తిశ్రద్ధలతో సమర్పించారు.స్వా మివారి అనుగ్రహంతో కుటుంబ సంక్షేమం, శాంతి సమృద్ధి కలగాలని ఆకాం క్షిస్తూ ఈ దానం చేసినట్లు దాతలు తెలిపారు. సమర్పించిన వెండి శూలం తూకం 303 గ్రాములు కాగా, దాని విలువ రూ. 60,545/గా ఉన్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు దాత కుటుంబానికి కృత జ్ఞతలు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీఅశ్వత్థనారాయణస్వామి

పెద్దపప్పూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన అశ్వత్థంలో వెలసిన శ్రీఅశ్వత్థ నారాయణస్వామి ఆదివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తు లకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు స్వామివారికి పంచా మృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

ముగిసిన మహాకాలభైరవాష్టమి వేడుకలు
చివరి రోజు కాలభైరవస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు - 3రోజుల పాటు ఘనంగా జరిగిన వేడుకులు - రుద్రభైరవుని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

సాంస్కృతిక నృత్యాలను చేస్తున్న మహిళలు

పూజలు నిర్వహిస్తున్న ప్రముఖులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ మహాకాలభైరవాష్టమి వేడుకలు ముగిసాయి. ఈనెల 12వతేదీ తెల్లవారు జాము నుంచి ఆదివారం వరకు వేడుకలు జరిగాయి. మహా కాలభైరవాష్టమికి భైరవుడు రుద్రభైరవ అలంకారం ప్రత్యేక విశిష్టత. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు కాలభైరవున్ని దర్శిం చుకున్నారు. ధర్మవరం జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, టిడిపి నేత సంధా రాఘవ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కాలభైరవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 12వ తేదీ భైరవాష్టమి సందర్భంగా వేలాది మందికి అన్నదానం చేశారు.

13వ తేది భైరవుని ఊరేగింపు వందలాది మంది భక్తుల మధ్య సాగింది. తారకరామాపురంకి చెందిన చిన్నారులు నిర్వహించిన కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఉరుములు, గురువయ్యల బృందాలు పట్టణంలో సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. శ్రీ గోదా రంగనాథ మహిళా మండలి నృత్యాలు కూడా భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు భైరవుడు రుద్రభైరవ అలంకారం భక్తులకు దర్శనమిచ్చారు. శునక వాహనంపై పురైల హారాలతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపిం చారు. పూజారి ధనుంజయఆచారి స్వామి వారికి రుద్రభైరవ అలంకారం చేయడంతో పాటు మద్యం, గారెలు, ఇతర తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటి పూట దర్శనం నిలిపివేశారు. సాయంత్రం సూర్యస్తమయం తరువాత స్వామి భీకరుడై దర్శనమిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలో స్వామి వారి దర్శనం ఉంటుంది. ఆలయం ముందు వెలిగించిన అఖండ జ్యోతిలో నిరాటంకంగా వెలిగింది. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు దోషాలు,గ్రహ పీడలు, సమస్యల నివారణకు సంకల్పం చెప్పుకుని అఖండ జ్యోతిలో నువ్వుల నూనె పోశారు. ధర్మవరం నుంచే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ సేవకులకు మూడు రోజుల పాటు ఎంతో శ్రమించి వేడుకలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు తీసుకున్న జాగ్రత్తలు అభినందనీయం. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు, ఆలయ సేవకులకు పూజారి ధనుంజయఆచారి కృతజ్ఞతలు తెలిపారు.

పామిడిలో వ్యక్తి వీరంగం..?
- మహిళ తలకు బలమైన గాయం, పోలీస్ వాహనం సైతం ధ్వంసం
- సినీఫక్కీలో సాగిన ఘటన భయంబ్రాంతుకు గురైన ప్రజలు

.పోలీసు వాహనంపై దాడి చేస్తున్న దృశ్యం.

.పోలీసు వాహనం అద్దాలు ధ్వంసమైన దృశ్యం.

పామిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఓ వ్యక్తి వీరంగం సృష్టించటం ఫలితంగా ఓ మహిళ తలకు బలమైన గాయమవ్వటం.. పలు వాహనాలు, షాపుల అద్దాలు పగటం ఆఖరికి పోలీసు వాహనం సైతం ధ్వంసమైన సంఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది. పలువురు మానసిక రోగిగా చెబుతున్న సదరు వ్యక్తికి మద్యం తోడై అతను సృష్టించిన వీరంగం అంతా ఇంతా కాదు. ఓ మహిళను ఇనుప కడ్డీతో తలపై బాదటంతో ఆమె తలకు బలమైన గాయమై ఆసుపత్రి పాలవ్వగా మెయిన్ బజార్‌లో షాపులు, బిసిసి రోడ్డులో వాహనాల అద్దాలు పగలటం పోలీసు వాహనం అద్దాలు సైతం ధ్వంసం కావటంతో ప్రజలు వాహనదారులు పోలీసులను సైతం భయభ్రాంతులకు గురిచేసింది. సినీఫ క్కీలో జరిగిన ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతు న్నాయి. వీరంగం సృష్టించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అమడుగురు మండలం గుండువారి పల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కె.భైరెడ్డి (ఎస్ఏపిడి) వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కొండారెడ్డి కుటుం బసభ్యులు రమాదేవి, సాత్విక్‌రెడ్డి, రిత్విక్‌రెడ్డిలు ఆశ్రమంలో వృద్ధ లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భైరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమం తరుపున వృద్ధుల తరుపున ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి కోరుతూ కొండారెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

అయ్యప్ప మాలదారులకు దొడ్డప్ప కుటుంబ సభ్యులు అన్నదానం

పూజలో పాల్గొన్న భక్తులు

అమడగూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అమడుగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో మండ ల వ్యాప్తంగా అయ్యప్ప మాలదారులకు అమడగూరుకు చెందిన దొడ్డప్ప కుటుంబ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీఅయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో మాలదా రులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు దొడ్డప్ప మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి ప్రతి ఏటా తాను శ్రీఅయ్య ప్పస్వామి మాల ధరించి స్వామి వారి దర్శనానికి వెళ్లి వస్తుంటానన్నారు. ఇందులో భాగంగానే మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రవి, గణేష్, గనేంద్ర, రమేష్, నవీన్, మూర్తి, మారుతి, శంకర, వెంకటేష్, శివన్న, ఈశ్వరప్ప, తిరుపతయ్య, శేఖర, జై చంద్ర, ఆంజనేయులు, చంద్ర, నరేష్, తదితర అయ్యప్పస్వామి మాలదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బెరాకా చర్చి వివాదాలకు చెక్
-ప్రార్థనా మందిరం నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ ఏర్పాటు అయిన దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 3వ రోడ్డులోని బెరాకా ప్రార్థనా మందిరం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కొంతకాలంగా ఈ చర్చిలో అడ్మినిస్ట్రేషన్ విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవి. అయితే వీటన్నింటికీ ముగింపు పలుకుతూ సొసైటీ పెద్దలు, లీగల్ రెప్రజెంటేటివ్ రాగి వీరాచారి బెరాకా చర్చికి బ్రదర్ డేవిడ్ వరప్రసాద్‌ను పాస్టర్‌గా నియమించారు. అదేవిధంగా ఏడు మంది సభ్యులు ఏ.బాబు, డి.కుమార్, ఈ.రాజేష్, కె.మల్లయ్య, పి.కంబగిరిస్వామి, ఎస్.భాస్కర్, కె.మహేశ్వ ర్‌రెడ్డిలను సంఘ పెద్దలుగా నియమించారు. ఈ సంఘ సమస్యలను పరిష్క రించటంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు, పోలీసు వారికి రాయలసీమకో ఆర్డినేటర్ టైటస్, రవి తిమోతి, ఇమ్మానుయేల్, స్థానిక సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మత విద్వేషాలు రెచ్చ గోడుతున్న యువకుడి పై పిర్యాదు

ధనుంజయ ఇటీవల పేరు మార్పిడి చేసుకున్న షేక్ మొహమ్మద్ ఆసిఫ్ గా ఫైల్ ఫోటో.

.నల్లచెరువు డిసెంబర్ :14 ప్రభాత వార్త మండలపరిధిలో దేవిరెడ్డి పల్లి సింగారం ఉత్తన్న కుమారుడు సింగారం ధనుంజయ అనే యువకుడు గత కొన్ని సంవత్సరాల క్రితం హిందూ మతం నుండి ముస్లిం మతం లోకి చేరాడు. ఇంతటి తో ఆగకుండా సోషల్ మీడియా వేదిక గా పాకిస్తాన్ జిందాబాద్ అంటూ వీడియో పోస్ట్ చేసి వైరల్ చేసాడు. మండలం లో హిందూ ముస్లిం లు అన్న దమ్ములు గా కలిసి జీవిస్తూ ఉంటాము. మత విద్వేషాలు రెచ్చగొట్టి హిందువుల మనోభావాలు కించపరిచాడని నల్లచెరువు మండల యువకులు ఆవేదన వ్యక్తం చేశారు హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా శాంతికి భంగం కలిగించే ప్రమాదం ఉందని ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించి ధనుంజయ(షేక్ మహమ్మద్ ఆసిఫ్) పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అతడిని అదుపులోకి తీసుకోవాలని స్థానిక యువకులు పోలీసులకు ఆదివారం పిర్యాదు చేశారు.

నల్లచెరువు లో ఫార్మసీ కౌన్సిల్ 2025 ఎన్నికలు ప్రచారం

ఫార్మసీ కౌన్సిలింగ్ ఎన్నికల కరపత్రా లను ఆవిష్కరించిన రవిశంకర్,

నల్లచెరువు డిసెంబర్ :14 ప్రభాతవార్త, శ్రీ సత్య సాయి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్టు అసోసియేషన్ నాగరాజు, మరియు కదిరి తాలూకా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సెక్రట రీ నాగేంద్ర, ఆదివారం నల్లచెరువు లో ఎన్నికలు ప్రచారం నిర్వహిం చారు బరిలో వున్న రాయల సీమ ప్యానెల్ వారిని గెలిపించాలని కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోరడమైనది ఈ ప్రచారం లో కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఈసీ మెంబెర్, నల్లచెరువు మండలం అధ్యక్షులు రవిశంకర్ మరియు కెమిస్ట్ హరీష్, నీలకంఠ, బాబాఫకృద్దీన్, ఆంజనేయులు, నజురుల్లా, తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో పాల్గొన్న బళ్లారి మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి.



వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి.

బళ్ళారి డిసెంబర్ 14 ప్రభాతవార్త: బళ్లారి నగరంలో ఉన్న అల్లం భవనలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న బళ్ళారి మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి. రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, నాగమణి దంపతుల ఆహ్వానం మేరకు పాల్గొని నూతన వధూవరులు సి.ఆకర్ష్ రెడ్డి, యు.సూర్యతేజ లను నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించిన బళ్లారి మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి.

సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు. సి ఐ శివరాముడు

గ్రామ సభ నిర్వహించిన సిఐ శివరాముడు.

ముదిగుబ్బ, డిసెంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏవి పల్లి తండాలో ముదిగుబ్బ సీఐ శివ రాముడు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కక్షలకు. కార్పణ్యాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవితం సాగించాలని సూచించారు. గ్రామా ల్లో శాంతిభద్రతలు నెలకొల్ప డం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొ నాలంటే ప్రజల మధ్య ఐక్యత సోదరుభావం ఎంతో ముఖ్యమని సీఐ శివరాముడు తెలిపారు. ఒకరిపై ఒకరు అనుమానాలు పెట్టుకోకుండా అన్నదమ్ముల మెలగాలని గ్రామసభలో ప్రజలనుదేశించి మాట్లాడారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో శాంతియుతంగా జీవించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని సీఐ యువజన ఉద్దేశించి కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మటక కోడిపందాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గ్రామాలతో పాటు వారి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు

డాక్టర్ షామనూర్ శివశంకరప్ప మరణ వార్త చాలా బాధ కలిగించిందిగాలి లక్ష్మిఅరుణ.

బళ్లారి డిసెంబర్ 14 ప్రభాతవార్త: మాజీ మంత్రి, ప్రస్తుత గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి భార్య గాలి లక్ష్మీ అరుణ మాట్లాడుతూ సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ, 6 సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎమ్మెల్యే, 13 సంవత్సరాలుగా అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన శ్రీ శామనూర్ శివశంకరప్ప మృతి చెందారనే వార్త వినడం చాలా బాధాకరం. ఆయన మరణంతో దేశం ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని, సామాజిక కార్యకర్తను కోల్పోయి మరింత పేదరికంలోకి వెళ్లిపోయింది. ముఖ్యంగా వీరశైవ లింగాయత సమాజానికి చెందిన సీనియర్ నాయకుడికి ఇది ఒక శకం ముగింపు.94 ఏళ్ల చిన్న వయసులో కూడా ఆయన ఉత్సాహం, క్రియాశీలత నేటి యువతకు ఆదర్శంగా నిలిచాయి. విద్య, సామాజిక సేవకు ఆయన చేసిన కృషి అపారమైనది. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ ద్వారా లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన శ్రీ శామనూర్ శివశంకరప్ప, దశాబ్దాల పాటు తన సేవ, ప్రజా శ్రద్ధ, విజయాలతో ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతి రాష్ట్ర రాజకీయాలకు, ముఖ్యంగా దావణగెరె జిల్లాకు, వీరశైవ లింగాయత్ మహాసభకు తీరని లోటు. దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలియజేశారు.

రేపు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు
జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.

నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

అనంతపురం రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరం వద్ద ఫ్రీ క్రిస్మస్ వేడుక లు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు, అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాస్టర్లు అందరు కుటుంబాలతో సహా కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంద ని,ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా దేవుని సేవకులు అబ్రహం ఆనంద్, ముఖ్య అతిథులుగా జార్జ్, బెన్హర్, సంపత్ విజయ్ కుమార్, బందెల రాజు, బెంజమెన్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంత అర్బన్, రాప్తాడు, కళ్యాణ్ దుర్గంశాస న సభ్యులు, వీరితోపాటు రాజకీయ నాయకులు, క్రైస్తవ సంఘ నాయకులు, విశ్వాసులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందన్నారు.

అక్కంపల్లి ఎంపీటీసీని పరామర్శించిన నీరుగంటి నారాయణరెడ్డి

అక్కంపల్లి ఎంపీటీసీ సంజీవరాయుడుని పరామర్శిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సంజీవ రాయుడు అనారోగ్యంతో బాధప డుతూ ఇంటిలో ఉన్న విషయా న్ని శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ ఆర్సిపి కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి తెలుసుకు ని ఆదివారం ఎంపీటీసీ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలు సుకుని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేసి పరామర్శించారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- రాష్ట్ర జేఏసీ చెర్మన్ ఎస్.కృష్ణయ్య డిమాండ్

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ చైర్మన్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని పాతవూరు పవర్ ఆఫీస్ వద్ద మీడియా సమావేశంలో రాష్ట్ర జేఏసీ చెర్మన్ ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు విద్యుత్ శాఖకు సంబంధించిన యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుండటంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఏడాదిలో పీఆర్సీ ఇతర ఉద్యోగులతో సమానంగా తమకు అందించాలని వారు కోరారు. కార్య

04ATP14_04ATP14.qxd 14-12-2025 PM 10:33 Page 1

భద్రత..మా బాధ్యత..!

బోయరెడ్డిపల్లిలో పోలీసుల నాకాబంది

యాడికి(తాడిపత్రి), డిసెంబరు14, ప్రభాతవార్తః

యాడికి మండలం బోయరెడ్డి పల్లిలో ఆదివారం పోలీసులు నాకా బందీ నిర్వహిం చారు. ప్రజల భద్రత మా బాధ్యత ంటూ పోలీ సులు గ్రామ వీధుల్లో సంచరిం చారు. అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలోనూ, గడ్డివాముల వద్దనూ, కల్లాల్లోనూ ప్రత్యేక సోదాలు నిర్వ హించారు. అసాంఘీక వ్యక్తుల కు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రాత: కాలంలోనే పెద్ద ఎత్తున స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక పోలీసు బలగాల బూట్ల చప్పుడు గ్రామంలో వినిపించడంతో గ్రామస్థులు ఒకింత ఆందోళనకు గుర య్యారు. మాకు తెలియకుండా మా గ్రామంలో ఏమైనా జరిగిందా అన్నట్లు స్థానికులు ఆశ్చర్యపోయారు. పోలీసుల నాకాబంది అని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. గతేడాది నుంచి గ్రామంలో కొంత సమస్యాత్మక పరిస్థితులు నెలకొనడంతో బోయరెడ్డిపల్లిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అం దులో భాగంగానే ఆదివారం యాడికి, పెద్దవడుగూరు సీఐలు శ్రీనివాసులు, రామసుబ్బయ్య, తాడిపత్రి, పెద్దపప్పూరు ఎస్సైలు కాటయ్య, నాగేం ద్రప్ర సాద్‌ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు ఈ నాకాబందీలో పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటించండి..ప్రాణాలు నిలుపుకోండి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసులు

యాడికి(తాడిపత్రి), డిసెంబరు14, ప్రభాతవార్తః భద్రతా ప్రమాణాలు పాటించి విలువైన ప్రాణాలు కాపాడుకో వాలని యాడికి సీఐ శ్రీనివా సులు వాహనదారులకు సూచి ంచారు. ఆదివారం స్థానిక యా డికి-పెద్దపేట రహదారిపై వాహ నదారులకు ఆయన ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. వాహనదారులు శిరస్త్రాణం ధరించడం, ఇద్దరి కంటె ఎక్కువ మంది ప్రయాణించకపోవడం, చరవాణి మాట్లాడుతూ వాహనాన్ని నడపకపోవడం వంటి రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తే వాహన చోదక ులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా క్షేమదాయకమని ఆయన అన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని వాహనదారులు తాము ఇబ్బం దుల్లో పడటమే గాకుండా ఎదుటి వారికినే గాక తమ కుటుంబ సభ్యులను కూడా కష్టాల్లోకి నెట్టిన వారు అవుతారని ఆయన వివరించారు. ప్రస్తుతం విపరీతంగా పెరు గుతు న్న వాహనాల రద్దీ దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉందని, సమయం విలువైనదే అయిన ప్పటికీ ప్రాణం అంతకంటే విలువై నదని గ్రహించి వేగాన్ని నియంత్రిం చుకోవాలని సీఐ వాహన చోదకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ తో పాటు ఏఎస్సై విజయ గౌరి, సిబ్బంది రంగనాయకులు, శ్రీనివాసులు, రాజు, నాగరాజు తదితరులు పాల్గొ న్నారు.

కర్ణాటక వాసి హత్య కేసు మిస్టర్ చేదింపు

ముగ్గురు నిందితుల అరెస్టు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

భూమి వివాదాలతో పాటు తన అన్న కూతురుతో చెప్పుతో కొట్టించాడన్న అవమానం భరించలేక పగతో రగిలిపోయి కర్ణాటక ప్రాంతానికి చెందిన ముత్తప్ప అనే వ్యక్తిని హత్య చేసిన సంఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తెలియజేశారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి విజయ్ కుమార్, నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. విచారణలో భాగంగా ఈ కేసు మిస్టరీ పై జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించి నిందితుల కోసం పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు ఆదివారం ఉదయం 6.30 గంటలకు, ఓ.డి.చెరువు మండలం, మహమ్మదాబాద్ వద్ద ముగ్గురు వ్యక్తులు పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఎ 1 ముద్దాయి కే. సురేష్ కు మృతిడితో గల భూమి వివాదాలు మరియు ఎ 2 ముద్దాయి ఆర్ సోమశేఖరను గతంలో మృతిడి అన్న కూతురు తో అసభ్యంగా ప్రవర్తించినాడని, మృతుడు ముత్తప్ప సోమశేఖర ను చెప్పుతో కొట్టించి అవమాన పరిచినాడని నిందితులు మృతుడు ముత్తప్ప పై పగ పెంచుకు న్నట్లు తెలిపారు. దీంతో వారు ఏ3 ఆనందతో కలిసి సుమారు ఆరు నెలలుగా పథకం వేసి, ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన రాత్రి 8.30 గంట ల సమయంలో అమడగూరు మండలం ఆకులవారిపల్లి శివారులో మృతుడు ముత్తప్ప పై ఇనుప రాడ్డుతో దాడి చేసి తలపైన కొట్టి, ఎడమ దవడ కింది భాగాన పొడిచి హత్య చేసినట్లు అంగీకరించడం జరిగింద న్నారు. వీరిని ఆదివారం అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నేరాలకు పాల్పడిన నిందితులు ఎక్కడున్నా వదలమని వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరపరిచి వారికి చట్టరీత్యా శిక్ష పడేవిధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వీటివల్ల నేరాలకు పాల్పడినప్పుడు నిందితులను గుర్తించేందుకు వీలవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల , షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. ఈ కేసు చేదింపు నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. నరేంద్ర రెడ్డి నేతృత్వంలో, ఓడిసి పోలీస్ స్టేషన్ సిబ్బంది పి సి 3146, కె.లోకేశ్వర, పి సి 2554 వై కరుణాకర్ రెడ్డి లను జిల్లా ఎస్పీఅభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు డిఎస్పి విజయకుమార్, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, సిఐలు నరేందర్ రెడ్డి డిటిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఓడిసి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 14 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ నల్లలమ్మ అమ్మ వారి ఆశీస్సులతో నియోజ కవర్గ ప్రజలు అం దరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ అమ్మవారిని కోరుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు కొలిచే శ్రీశ్రీశ్రీ నల్లలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ మారుతినాయుడు, సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, సింగిల్ విం డో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినా రాయణ, శింగనమల ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారా యణ, కల్లుమడి ఓబిరెడ్డి, కొండయ్య, పెద్దమట్ల గొంది అనిల్‌కుమార్ యాదవ్, బ్యాళ్ల సుదర్శన్, దాసరి గంగాధర్, గుమ్మేపల్లి నారాయణస్వామి, కాయల రమణ యాదవ్, నగరూరు పెద్దన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమాజాన్ని సన్మార్గంలో నడిపించేదే మతం..!

- ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ - ఉరవకొండలో సీఎస్ఐ చర్చి నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి - హాజరైన రాయలసీమ బిషప్ రెవరెండ్ డా॥పెయ్యాల ఐజాక్ వరప్రసాద్ - మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఘనంగా సన్మానించిన చర్చి సంఘం సభ్యులు

ఉరవకొండలో సీఎస్ఐ చర్చి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. చిత్రంలో బిషప్ రెవరెండ్ డా॥పెయ్యాల ఐజాక్ వరప్రసాద్

: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, బిషప్ రెవరెండ్ డా॥పెయ్యాల ఐజాక్ వరప్రసాద్

ఉరవకొండ, డిసెంబరు 14 ప్రభాతవార్త

సమాజాన్ని సన్మార్గంలో నడిపించేదే మతమని ఏ మతమైనా అందరినీ ప్రేమించమని, తోటి వారికి చేతనైనంత సాయపడమని, పది మందితో ప్రేమతో ఎలా ఉండాలో చెబుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలో 1.7 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ చర్చి భవ నాన్ని ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన కార్యక్రమ ంలో ఆయన రాయలసీమ చర్చిల బిషప్ రెవరెండ్ డా॥పెయ్యాల ఐజాక్ వరప్రసాద్‌తో కలిసి రిబ్బర్ కత్తిరించి ప్రారంభించి శిలాఫల కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రేమ, విశ్వాసం, సేవకు ప్రతిరూపాలే ప్రార్థనా మందిరాలన్నారు. ఉరవకొండలో జరిగే ఏ కార్యక్రమమైనా తన ఇంట్లో జరిగే పండుగగా భావిస్తానని అన్నారు. భగవ ంతుడు తనకు శక్తినిచ్చినంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. తనకు కోట్లు, మేడలు, మిద్దెలు సంపాదించాల్సిన అవస రంలేదని ప్రజల ఆశీర్వాదం ఉంటే చాలన్నారు. ఉరవకొండలో గడిచిన ఐదేళ్ళలో నిర్లక్ష్యానికి గురైన తాగునీటి సమస్యను పరిష్కరించగలడం ఎంతో ఆనందం కలిగించే విషయం అన్నారు. తాను ఎక్కడున్నా నా మనసు ఉరవకొండలో ఉంటుం దని యోదటి కూలిగానే పనిచేస్తానన్నారు. ఎక్కడా చెడ్డపేరు రాకుండా ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తానన్నాని అన్నారు.

మతాల పేరిట హింస జరుగుతుండటం బాధాకరం : మతాల పేరిట మోసాలు, దూషణలు, హింస చోటు చేసుకొంటుండటం బాధను కలిగిస్తోందని రాయలసీమ చర్చిల బిషప్ రెవరెండ్ డా॥పెయ్యాల ఐజాక్ వరప్రసాద్ అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ మతాలు ఎవరినీ విడ గొట్టరాదన్నారు. మంచి అన్నది చెడుమీద ఎప్పుడూ విజయం సాధిం చలేదన్నారు. ఏసు క్రీస్తు ఈలోకంలో మనిషిగా జన్మించి మనుషుల్లో వ్యామో హాలు, పాపములను తొలగించడానికి మర్గదర్శనం చేశారన్నారు. ప్రతి మతా నికి పూజ, ప్రార్థన, ఆరాధన స్థలాలు ఉంటాయన్నారు. ప్రార్థనా మందిరాలు దేవుని నిలయాలన్నారు. దేవునిపై నమ్మకం లేకుండా ప్రార్థనలు చేయడం వ్యర్థమన్నారు. ఉరవకొండలో సీఎస్ఐ చర్చి ఎన్నో దశాబ్దాలుగా ఉందని ఇప్పుడు మతాలకు అతీతంగా అందరూ అందించిన సహాయ సహకారాలతో నూతన భవనం ప్రారంభి ంచుకోవడం సంతోషంగా ఉందని మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాషలు, నాగరికతలు, మతాలు, జాతులు, సంస్కృ తులు ఏవైనా ఎవరి నమ్మకాలకొద్ది వారు భగవం తున్ని ప్రార్థిస్తున్నామని కంటికి కనిపించని దైవశక్తిని స్మరిస్తూ ముందుకు సాగాల న్నారు. కాగా కార్యక్రమంలో బాలికల స్వాగత నృత్య ప్రదర్శన ఆకట్టు కొంది. కార్యక్రమం అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్‌ను చర్చి సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ ప్రమీలా జోసఫ్, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, రెవరెండ్ జి.డేవిడ్ నాయక్, చర్చి సంఘం బాధ్యులు ఎం.ఎన్.షాహిన్, యం.భాస్కర్‌బాబు, సాకే డేవిడ్, సాకే భాస్కర్, రాజేశ్వరి భూషణం, వై.లాల్‌ప్రసాద్, డి.సుజాత చందు, ఎస్.వి జయ్‌కుమార్, ఆర్.దావీదు, యం.మోహన్‌బాబు, మీనుగు వంశీబా బు, ఎస్.సుధాకర్, మాజీ సభ్యులు హెచ్.సుధాకర్, యం.ఇసాక్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మాదినేని రామాంజి నేయులు, రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవ నంద, బోదపాటి గోవిందప్ప, యర్రగుంట్ల వెంకటేష్, పి.రాజేష్, యేళ్ళ తిమ్మప్ప, చాబాల ఎర్రిస్వామి, పి.నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో ఉరవకొండ విద్యార్థుల ప్రతిభ

-అభినందించిన నిస్వార్థ విద్యా వికాసం కేంద్రం వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్

ఎంపీ అంబికా లక్ష్మినారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకొంటున్న విద్యార్థులు

ప్రతిభ కనబర్చి ప్రసంసా పత్రాలు అందుకున్న చిన్నారులతో నిస్వార్థ విద్యా వికాస కేంద్రం వ్యవస్థాపకులు

ఉరవకొండ, డిసెంబరు 14 ప్రభాతవార్త

అనంతపురంలోని పీపీకేకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 3 రోజుల పాటు జరిగిన 6వ రాష్ట్రాస్థాయి సబ్ జూనియర్ యోగాసన ఛాంపి యన్‌షిప్ పోటీల్లో ఫార్వర్డ్ బెండింగ్ యోగాసన ఈవెంట్‌లో ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె.భరణి, రితమిక్ యోగాసన సింగిల్ ఈవెంట్‌లో ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న జి.గిరిధర్ తృతీయ స్థానాల్లో నిలిచారని నిస్వార్థ విద్యా వికాస కేంద్రం వ్యవస్థాప కులు, యోగా గురువు తాటికొండ వెంకట్ తెలిపారు. లెగ్ బ్యాలెన్స్ యోగాసన విభాగంలో చిన్న హోతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చవుతున్న బోయ నవీన్ తృతీయ స్థానంలో నిలువగా రితమిక్ యోగ జోడి విభాగంలో అదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోకా చరణ్, తలారి సంతోష్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులు ఉరవకొండ నిర్వహిస్తున్న నిస్వార్థ విద్యావికాస కేంద్రంలో యోగ శిక్షణ పొందారని ఆయన వివరిం చారు. ఆదివారం అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో అనంత పురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మి నారాయణ, నిర్వాహకుల చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందుకున్నారని వివరించారు.

ఉద్యోగుల క్రికెట్ విజేత గుంతకల్ రైల్వే ఇంజనీర్స్ జట్టు

- రైల్వే ఇంజనీర్స్ సూపర్ విక్టరీ - హోరాహోరీ పోరులో రైల్వే ఇంజనీర్స్ 8 పరుగులతో విజయం - మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రమేష్ - బెస్ట్ బౌలర్ అశోక్.. బెస్ట్ బ్యాటర్ నాగరాజు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఉద్యోగులకు క్రికెట్ పోటీలు ప్రత్యేకంగా నిర్వహించడం జిల్లాలో ఒక మంచి వాతావరణం తీసుకురావడానికి ఉద్యోగుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుంతకల్ రైల్వే డిఎస్టి ఈగోపికృష్ణ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 20 జట్లు ఉద్యోగులు టోర్నమెంట్లో పాల్గొనడం ఆడడం అంటే ఉద్యోగులకు ఆటవిడుపుగా ఉపయోగపడు తుందని గోపికృష్ణ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానంలో ఫాదర్ ఫెరర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభ బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెట్రల్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షత మచ్చా రామలింగారెడ్డి వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్‌కు చెందిన గోపి కృష్ణ యాదవ్, డిఎస్‌టి ఈబి వెంకటేశ్వర్లు, ఏడి ఎస్‌టిఈ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగం ధర్, వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, సిసిఎస్ సిఐ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మచ్చా రామలిం గారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి ఐక్యతకు ఉపయోగపడు తున్నాయని అన్నారు. ఇది ప్రతి ఏడాది ఇదే విధంగా నిర్వహించి ఉద్యోగులు అందరూ ఒక వేదిక మీదకు రావడానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని మచ్చారాంలింగారెడ్డి అన్నారు. సభ అనంతరం విజేతలకు విన్నర్స్ జట్టుకు గుంతకల్ రైల్వేస్ ఇంజనీరింగ్ జట్టుకు మచ్చా రామలిం గారెడ్డి ట్రోఫీ అందజేశారు. రన్నర్స్ జట్టు పోలీస్ అనంతపురం పోలీస్ జట్టుకు గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్‌కు చెందిన గోపికృష్ణ యాదవ్ బహుమతులు అందజేశారు. ఇతర బహుమతులు యుగంధర్ గుంతకల్ రైల్వేకు చెందిన వెంకటేశ్వర్లు ప్రత్యేక బహుమతులను అందజేయడం జరిగింది. ఫాదర్ విన్సెంట్ ఫెరర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ 2025 విజేతగా రైల్వే ఇంజనీర్ జట్టు నిలిచింది. హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో రైల్వే ఇంజనీర్స్ అనంతపురం పోలీసులపై 8 పరుగులతో సూపర్ విక్టరీని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెరర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లు ఆదివారం అనంత క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 8 పరుగులతో అనంతపురం పోలీసులపై విజయం సాధించి ఫాదర్ విన్సెంట్ ఫెరర్ ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రైల్వే ఇంజనీర్స్ 20 ఓవర్లలో 179/7 పరుగులు సాధించారు. రైల్వే ఇంజనీర్స్ ఓపెనర్ ఓపెనర్లు తేజ(54) నాగరాజు(43) చక్కటి సుభారా ంభాన్ని అందించారు. రమేష్(34), శివ(25), పరుగులు సాధించారు. అనంతపురం పోలీస్ బౌలర్లు షఫీ 3 వికెట్లు, వర్ధన్ ప్రభు చెరో ఒక్కొక వికెట్ పడగొట్టారు. అనంతపురం పోలీసు జట్టు జట్టు 19.3 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌట్ అయింది అనంతపురం పోలీస్ బ్యాటర్లు వర్ధన్ (77) ప్రభు (42) చివరి దాకా పోరాడిన పోలీస్ జట్టు విజయం సాధించలేక పోయింది రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు శ్రీధర్ 2, అశోక్ 2, రమేష్ 2, శివ 2 వికెట్లు తీసుకున్నారు. ఫాదర్ ఫెరర్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా రమేష్, బెస్ట్ బౌలర్‌గా అశోక్, బెస్ట్ బ్యాటర్‌గా నాగరాజు నిలిచారు.

అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు చేతులకు అప్పగించడం కాదు

- వైఎస్ఆర్‌సిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్ఆర్‌సిపి ప్రవాసాంధ్రులు

ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్ఆర్‌సిపి ప్రవాసాంధ్రులు

శింగనమల, డిసెంబర్ 14 ప్రభాతవార్త

యుకేలో వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యం లో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయనకు యుకే వైఐఎస్ఆర్ సిపి ఎన్ఆర్ఐ నేతలు పూల బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

ఈ సమావేశం పుట్టిన రోజు వేడుకగానే కాకుండా ప్రజల కోసం నిశ్వార్థంగా పాలన సాగించిన నాయకత్వానికి ఇచ్చిన గౌరవం అన్నారు. వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం మరోసారి స్ప ష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యలు నేరుగా విని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని అభివర్ణించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవలంభించిన ప్రజా పాలనకు చంద్రబాబునాయుడు అనుసరిస్తున్న ప్రజా పాలనకు విధానాలకు మధ్య స్పష్టమైన తేడా ఉందని పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి మేనిఫెస్టో ప్రజలతో చేసిన మాటగా భావించి అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి అమలు చేశారని వివరించారు. అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ చేతులకు అప్పగించడం కాదని స్పష్టం చేశారు. కూటమి చేస్తున్న మెడికల్ ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీ కరణ చేసే ఆలోచనను మానుకోవాలన్నారు. ప్రజల ఆస్తులను, ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోయుకె వైఎస్ఆర్‌సిపి కన్వీనర్, ఎన్ఆర్ఐ అసైట్ ప్రధాన కార్యదర్శి డా.చింత ప్రదీప్, యుకె వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ ఓబుళరెడ్డి, యుఎస్ వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ మణి అన్నపు రెడ్డి, యుకె వైఎస్ఆర్‌సిపి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలిండియా చెస్ టోర్నీ విజేత అనంతపురం వాసి

ముగిసిన ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నీ

చెస్ టోర్నీలో ప్రథమ బహుమతి అందుకుంటున్న అనంతపురంకు చెందిన కుషల్

ద్వితీయ బహుమతి అందు కుంటున్న విజయవాడకు చెందిన మల్లేశ్వర

ధర్మవరంటౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త

పట్టణంలోని కొత్తపేట సీతారామాంజనేయస్వామి కళ్యాణమండపంలో ఆదివారం హైబ్రో చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా ఓపెన్ చెస్ పోటీలలో అనంతపురం వాసి కుషల్ విజేతగా నిలవగా విజయవాడకు చెందిన మల్లేశ్వర ద్వితీయస్థానంలో నిలిచారు. వీరికి ఏపీ చెస్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుమన్,టోర్నీ ఆర్గనైజింగ్ ప్రసిడెంట్ చాంద్ బాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈశ్వరప్ప, టోర్నీ హానరల్ బుల్ ప్రసిడెంట్ డాక్టర్ బీవీ సుబ్బారావు, టోర్నీ డైరెక్టర్, హైబ్రో చెస్ అకాడమి నిర్వాహకుడు జాకీర్ హుస్సేన్ బహుమతులు అందజేశారు. మొదటి బహు మతికింద అనంతపురంకు చెందిన కుషల్ కు, రూ.15వేలు, ద్వితీయ బహుమతికింద విజయవాడకు చెందిన మల్లేశ్వరకి రూ.10వేలు, త్వతీయ బహుమతి కింద అనంతపురంకు చెందిన లలిత్యకు రూ.8వేలతో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వా రు మాట్లాడుతూ...క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు.నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాదిలాంటిదన్నారు .ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండే షన్ ప్రసిడెంట్ శీలానాగేంద్ర సెక్రటరీ జయరాం, ట్రెజరర్ వంకదాని మోహ న్, ఆర్గనైజింగ్ ప్రసిడెంట్ చాంద్ బాషా, టోర్నీ ఆర్గనైజింగ్ డైరెక్టర్ పోలా ప్రభాకర్, యువర్స్ పౌండేషన్ ప్రతినిదులు వైకేశ్రీనివాసులు, రా ధాకృష్ణ, బండ్లపల్లిరంగనాథ్, ఓవీప్రసాద్, ఆదిశేషులు, గర్రెరమేశ్ బాబు, వాసులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా అక్రమ నర్సరీలు

పట్టించుకోని సంబంధిత అధికారులు నర్సరీ వ్యాపారులు ఎటువంటి రసీదులు ఇవ్వడం లేదని మండలంలోని రైతులు ఆవేదన చెప్పిన ధర చెల్లించాల్సిందేనని రైతుల మండిపాటు

శెట్టూరు:డిసెంబర్14ప్రభాతవార్త

మండల వ్యాప్తగా అక్రమ నర్సరీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.ఈ నర్సరీల్లోనాసిరకం మొక్కలు (నారు)